స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

షైన్
సూపర్ స్పెషాలిటి దంత వైద్యశాల
హాస్పిటల్ ప్రత్యేకతలు
- పూర్తిగా/పాక్షికంగా కదులుతున్న పళ్ళతో బాధపడుతున్న వారికి అత్యాధునిక పద్ధతిలో ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చుట.
- ఇంప్లాంటేషన్.
- ఎత్తుపళ్ళు, వంకరపళ్ళు సరిచేసే చికిత్స
- రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్.
డా॥ SK. మహమ్మద్ అలి
కాస్మెటిక్ డెంటల్ సర్జన్
16-1064, పొగతోట, నెల్లూరు -524 001.
ఫోన్ : 0861 - 2340032

# జమీన్ రైతు

సంపుటి : 79 సంచిక 43 24-10-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-




# చంద్రబాబుకు శిరోభారం!

**తారకరత్న, బాలకృష్ణ ముఖ్యమంత్రి కావాలని చేస్తున్న ప్రచారం, జూనియర్ ఎన్టీఆర్ కోరుతున్న గొంతెమ్మ కోర్కెలు తీర్చే విధంగా వుండక పోవడంతో బాబు సతమతమవుతున్నాడు.**

కనకమహలక్ష్మి రికార్డింగ్ డ్యాన్స్ ట్రూప్ వలె ఎన్టీఆర్ కుటుంబాన్ని వీధులలో తిప్పి, తన పార్టీ పట్ల ప్రజలను ఆకర్షింపచేయాలని చంద్రబాబు నాయుడు వేసిన పథకం బెడిసి కొడుతున్నది. కొండ నాలుకకు మందు వేస్తే అసలు నాలుక వూడి చేతికొచ్చిం







దన్న సామెత నిజమౌతున్నది. గత ఎన్నికలలో ఓటమి తర్వాత ప్రజల విశ్వాసం తిరిగి పొందడం తన ఒక్కడి వల్ల అయ్యేట్లు లేదన్న భీతితో ఎన్టీఆర్ కుటుంబంలోని సినీ తారలను రంగంలోకి దింపాడు చంద్రబాబు, కలలో కూడా వూహించలేని రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడం, అవి ఓటర్ల మీద సమ్మోహనాస్త్రం వలె పని చేయడం; మరొకప్రక్క ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను వల వేసి పట్టుకోవడానికి చిరంజీవి ప్రజారాజ్యం పెట్టడం తెలుగుదేశం పార్టీని కలవరపరిచే రాజకీయపరిణామాలు. దృఢమైన కాంగ్రెస్ కోటను, మైమరిపించే చిరంజీవి సినీ గ్లామర్‌ను అధిగమించి, మళ్లీ అధికారంలోకి రావడం అంత సులభమైన విషయం కాదు. అందు వల్లనే సినీ గ్లామర్‌కు సినీ గ్లామర్‌తోనే సమాధానం చెప్పాలని బాలకృష్ణ, హరికృష్ణ, జూనియర్ ఎన్టీఆర్, తారకరత్న, కళ్యాణ్‌రామ్ వంటి వారందరినీ ఇంటికి పిలిచి, అన్నం పెట్టి, సహాయం అభ్యర్థించాడు. చంద్రబాబు కూడా ఎన్టీఆర్ కుటుంబంలో ఒక భాగస్తుడే అయినప్పటికీ, సంబంధాలు మాత్రం పెద్దగా లేవు. అధికారంలో వున్న తొమ్మిదేళ్ల ఆయన ఎన్టీఆర్ వారసులెవరినీ పట్టించుకోలేదు. వారి అవసరం తనకెంత మాత్రం లేదన్నట్లే ప్రవర్తించాడు. బాలకృష్ణ కుమార్తెతో తన కుమారుడికి వివాహ బంధం ముడివేయడం ద్వారా ఆ దూరాన్ని చెరిపివేశాడు.

సుదృఢమైన కార్యకర్తల వ్యవస్థ, జిల్లాల స్థాయిలో పటిష్టమైన నాయకత్వ శ్రేణులు వున్న తెలుగుదేశం పార్టీకి, సినీ గ్లామర్ కూడా జత అయితే ఎన్నికలలో అధిక ప్రయోజనం వుంటుందన్నది కాదనలేని నిజం. అయితే ఆ మేలు కంటే, ఎన్టీఆర్ కుటుంబీకుల ప్రవర్తన వల్ల పార్టీకి కీడే అధికంగా జరిగేట్లు కన్పిస్తుండడంతో ఈ తలనొప్పి ఎందుకు తెచ్చుకొన్నామా అని తల పట్టుకొంటున్నాడు చంద్రబాబు ఇప్పుడు.

తారకరత్న, జూనియర్ క్రింద లెక్క ఆయన పెద్దగా సినిమాలలో నటించింది లేదు, నటించిన సినిమాలు జనం చూసిందీ లేదు. కానీ తానేదో ఎన్టీఆర్ వారసుడైనంత దర్పం ప్రదర్శిస్తున్నాడా పిల్ల కాకి. చంద్రబాబుతో మాట మాత్రం చెప్పకుండా జిల్లాల పర్యటనలకు వెళ్లి, బాలకృష్ణ ముఖ్యమంత్రి కావాలని ప్రచారం చేస్తున్నాడు. తన సభలలో చంద్రబాబు పేరు పొరపాటున కూడా చెప్పడం లేదు. ఆయన బొమ్మలూ ప్రదర్శించడం లేదు.

జూనియర్ ఎన్టీఆర్‌కు సీనియర్ నటుల స్థాయిలో జనం మోజు వుంది. ఆయన వీధులలోకి వస్తే చిరంజీవి, బాలకృష్ణలతో సమానంగా ప్రజలు గుమి కూడుతారన్నది నిజం. అయితే ఆయనతో కొన్ని చిత్రమైన సమస్యలు వస్తున్నాయి. హరికృష్ణ రెండవ భార్య కుమారుడైన ఈ యువకుడిని ఇంత కాలం ఎన్టీఆర్ కుటుంబంలోని వారెవరూ తమతో సమానంగా చూడలేదు. చాలా చిన్నచూపుతో వ్యవహరించారు. ఇప్పుడు తన తల్లిని కూడా ఎన్టీఆర్ కుటుంబ భాగస్వామిగా అంగీకరిస్తే తప్ప తాను ప్రచారానికి రానని భీష్మించుకొంటున్నాడు జూనియర్ ఎన్టీఆర్. పైపెచ్చు తనకు మిత్రులైన సినీ నిర్మాతలకు తాను చెప్పిన చోట టిక్కెట్లు ఇవ్వాలని షరతు పెడుతున్నాడు. ఆయన కోరే నియోజక వర్గాలలో గన్నవరం కూడా వుండడం గమనార్హం. ఒకవేళ కమ్యూనిస్టులతో పొత్తు కుదిరితే వారు తప్పకుండా అడిగే సీటు ఇది. ఈ గొంతెమ్మ కోరికలు తీర్చడం చంద్రబాబుకు అలివి కావడం లేదు.

ఇదిట్లా వుంటే, కేంద్రమంత్రి పురంధేశ్వరి తన తమ్ముళ్లను, అల్లుళ్లను రెచ్చగొడుతున్నారు. తెలుగుదేశం తరపున బాలకృష్ణో, హరికృష్ణో ముఖ్యమంత్రులయ్యే పక్షంలో ఎన్టీఆర్ పేరు వాడాలి తప్ప, చంద్రబాబుకు ఆ అర్హత

తొరవ 16వ పేజీలో

## నెల్లూరు నుంచి నెలరాజుకు నిచ్చెన!



సంపాదకీయం.. 2వపేజీలో






## శిరోభారం

మొదటి పేజీ తరువాయి

లేదన్నది ఆమె వాదన. ఎన్టీఆర్ ఇంట్లోని వారందరికీ ఆమె అంటే ప్రత్యేక గౌరవం వున్నాయి. చంద్రబాబు అంటే ఆమెకు వళ్లు మంట. ఆయన అవసరాన్ని అవకాశంగా తీసుకొని, తెలుగుదేశం పార్టీ మీద ఆయన ఆధిపత్యానికి గండి కొట్టాలని ప్రయత్నం చేస్తున్నది పురంధేశ్వరి. చంద్రబాబును పక్కన పెట్టి తన తమ్ముళ్లలో ఒకరు పెత్తనం చేపడితే తాను కూడా తెలుగుదేశం పార్టీలో చేరుతానని బహిరంగ ప్రకటన చేసింది. తారకరత్న జిల్లా పర్యటనలలో బాలయ్య బాబాయి ముఖ్యమంత్రి కావాలనే ప్రచారాన్ని వెనుక నుంచి నడిపిస్తున్నది ఆమేనని చెప్తారు.

మరొకప్రక్క తెలుగుదేశం నేతలు, కార్యకర్తలలో కూడా ఎన్టీఆర్ ఇంట్లోని సినీ తారల హడావుడి అసంతృప్తికి దారి తీస్తున్నది. ఏళ్ల తరబడి పార్టీకోసం అంకితభావంతో పని చేసిన తాము, సినిమా అభిమానుల గోలతో వెనక్కు తగ్గవల్సి వస్తున్నదని బాధపడుతున్నారు వారు. పాతికేళ్ల రాజకీయ అనుభవాన్ని, జనంతో సంబంధాలను మరచిపోయి, పాతికేళ్ల వయస్సు లేని తారకరత్న వంటి విధూషకులకు జేకొట్టవలసి రావడం వారికెంత మాత్రం నచ్చడం లేదు. టిక్కెట్ల పంపకంలో ఈ తారల ప్రమేయం వుంటుందన్న వార్తలను పార్టీ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. టిక్కెట్ కోసం చంద్రబాబు దగ్గరకు వెళ్లగలం కానీ, వీరందరి ఇళ్లకూ తిరిగి నమస్కారాలు పెట్టడం తమ వల్ల అయ్యే పని కాదన్నది వారి అభిప్రాయం.

మొత్తం మీద ఎన్టీఆర్ కుటుంబ సినీ గ్లామర్‌తో ఏదో సాధిద్దామనుకొన్న చంద్రబాబు, దాని వల్ల మేలు కంటే కీడే ఎక్కువ జరిగేట్లు కనిపించడంతో వారిని వదిలించు కోవడం ఎట్లా అన్న ఆలోచన చేస్తున్నాడిప్పుడు.

జమీన్‌రైతు
పొగతోట, నెల్లూరు - 524 001.
ప్రకటనలకు
98489 66163
98489 66165
చందాలకు
98489 66190

స్వదేశాగమన శుభాకాంక్షలు



శ్రీ ఇన్నమూరి ఉదయభాస్కర్ - శ్రీమతి ప్రమీలారాణి
విమల్ జంక్షన్, కావువీధి, నెల్లూరు

వస్త్ర వ్యాపార రంగంలో ఖ్యాతిగడించి,
లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా
సేవా కార్యక్రమాలు చేపట్టిన
విమల్ జంక్షన్ అధినేత
శ్రీ ఇన్నమూరి ఉదయభాస్కర్
శ్రీమతి ప్రమీలారాణి గార్లు
సింగపూర్ అందాలను ఆస్వాదించి,
స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా
మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

కుమార్తె - అల్లుడు
ఓ.శిల్ప, B.Tech - ఓ.రమేష్, B.Tech
మనుమడు : ఆకాష్
U.S.A.

కుమారుడు
ఐ.ప్రవీణ్, B.Tech
Software Engineer, I.B.M., Bangalore.

దీపావళి శుభాకాంక్షలు
అతిపెద్ద గృహోపకరణాల వేడుక
శ్రీ వెంకటరమణ ఆర్కేడ్
కొత్త బంగారు లోకం
రూ. 2,00,000/- (2 లక్షలు)
విలువ గల బంగారు నాణాలు గెలుచుకోండి!!!
FABER చిమ్నీలు సేల్స్ & సర్వీస్
వివరాలకు: 99858 88381, 90001 43152.
EUREKA FORBES, MAPLE, Vijay, ULTRA, KANCHAN, Preethi, Prestige, PHILIPS, Panasonic, Butterfly, KENSTAR, Pigeon, FABER, BAJAJ APPLIANCES



శ్రీ వెంకట రమణ ఆర్కేడ్
ఎ. టి. అగ్రహారం, ట్రంకు రోడ్డు, నెల్లూరు. ఫోన్: 2311098.
పాత చంద్రభవన్ హోటల్, ట్రంకు రోడ్, నెల్లూరు. ఫోన్: 2303242
బాలాజీ నగర్ మెయిన్ రోడ్, నెల్లూరు ( త్వరలో ప్రారంభం)

POLICE COMMEMORATION DAY
21st OCTOBER, 2008

పోలీసు అమరవీరులకు అశ్రునివాళులు

నేటి మన నిశ్చింత జీవనం - వారి అవిశ్రాంత త్యాగఫలం
అందుకే ఆ అమరవీరులను స్మరించుకొందాం



కంటి నిండా కునుకు తీయడు
ఖాకీ బట్టను ఒంటిని విడవడు
మడమ త్రిప్పని మహాయోధుడు
మన వాడే ఈ పోలీసు అమరుడు

దేశం కోసం ఆహుతి అయ్యింది మీ జీవితం
బాష్పాంజలి ఘటిస్తుంది మీకు యావద్భారతం
ప్రజా సేవ చేస్తూ విధి నిర్వహణలో అసువులు బాసిన
పోలీసు అమరవీరులకు జోహార్లు!!

బి.మల్లారెడ్డి, ఐపిఎస్
ఎస్.పి., నెల్లూరు

జె.కనకారావు
అడిషనల్ ఎస్.పి. నెల్లూరు

కె.వీరారెడ్డి
డి.ఎస్.పి., నెల్లూరు

పి.వీరాంజనేయరెడ్డి,
సి.ఐ., నెల్లూరు

1వ పట్టణ ఎస్.ఐ. నెల్లూరు
2వ పట్టణ ఎస్.ఐ. నెల్లూరు
3వ పట్టణ ఎస్.ఐ. నెల్లూరు
4వ పట్టణ ఎస్.ఐ. నెల్లూరు
5వ పట్టణ ఎస్.ఐ. నెల్లూరు
6వ పట్టణ ఎస్.ఐ. నెల్లూరు

Godrej EDGE, ONIDA, SANSUI
Authorised Distributor
SALES : 2333344 SERVICE : 2333355 FAX : 2333366
నిర్మల ఏజన్సీస్
నిర్మల బిల్డింగ్స్, ట్రంకురోడ్డు, నెల్లూరు - 1.

Ln. Y.Sreenivasa Rao
Managing Director
hotel shivam
INTERNATIONAL PVT. LTD.,
(ITDC Approved)
3 - STAR
18/1, ACHARI STREET, NELLORE - 524 003.
2320320 (7 Lines) 2320333 Fax : (91) 0861 - 2348999

Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327351, Offset Printing at Zaminryot Press, Nellore